స్టేషన్‌ఘన్‌పూర్ : ఎమ్మెల్యే కడియంకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

ఎమ్మెల్యే కడియం శ్రీహరికి పలువురి శుభాకాంక్షలు

స్టేషన్ ఘన్‌పూర్/లింగాలఘనపురం, జనవరి 1 : నూతన సంవత్సరం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరిని నియోజకర్గంలోని పలు మండలాలకు చెందిన బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. వీరిలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు నరేందరెడ్డి, బెలిదె వెం కన్న, రాజేశ్‌నాయక్, బూర్ల శంకర్, స ర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పోగు ల సారంగపాణి, సొసైటీ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, కొమురవెళ్లి దేవస్థాన మాజీ చైర్మన్ సేవెల్లి సంపత్, ఎంపీటీసీ రజాక్ యాదవ్, రాపోలు మధుసూదన్‌రెడ్డి, రాజుగారి రఘు, పల్లె రవి, మంద రాజు, పల్లె శ్రీనివాస్, నీల సోమన్న, బూర్ల రాజు, పొగాకు సోమయ్య, తెల్లాకుల రామకృష్ణ తదితరులు ఉన్నారు.

లింగాలఘనపురం : ఎమ్మెల్యే కడియంతో బీఆర్ఎస్ నాయకుడు సంపత్

చిల్పూరులో..

చిల్పూరు : ఎమ్మెల్యే కడియం శ్రీహరిని సర్పంచ్‌ల ఫోరం చిల్పూరు మండల అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ తాళ్లపల్లి సంపత్‌కుమార్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడ్డవెల్లి కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బెలిదె వెంకటన్న, తాళ్లపల్లి రాజు, తాళ్లపల్లి శ్యామ్, కీర్తి నారాయణ పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన గుడి వంశీధర్‌రెడ్డి

కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న వంశీధర్‌రెడ్డి

లింగాలఘనపురం, జనవరి 1 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను సోమవారం స్థానిక జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి హైదరాబాద్‌లో కలిశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌కు పూల మొక్కను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

జనగామ డీసీపీ, ఏసీపీలతో సీఐ దేవనపల్లి విశ్వేశ్వర్, ఎస్సై తాళ్ల శ్రీకాంత్

డీసీపీ, ఏసీపీలను కలిసిన సీఐ, ఎస్సైలు

పాలకుర్తి రూరల్, జనవరి 1: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జనగామ డీసీపీ సీతారాం, వర్ధన్నపేట, స్టేషన్ ఘన్‌పూర్ ఏసీపీలు డీ రఘుచందర్, ఎస్ శ్రీనివాస్‌రావును సోమవారం జనగామలో పోలీసు అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు పాలకుర్తి సీఐ దేవనపల్లి విశ్వేశ్వర్, ఎస్సైలు టీ శ్రీకాంత్, బీ శ్రావణ్‌కుమార్, కే శ్రావణ్‌కుమార్, ఎం మహేందర్ కలిసి పుష్పగుచ్ఛా లు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా డీసీపీ సీతారాం మాట్లాడుతూ నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలతో పాటు అధికారులకు శుభాలు కలగాలని ఆకాంక్షించారు. పోలీసులు విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

4న జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

రఘునాథపల్లి, డిసెంబర్ 1 : మండలంలోని నిడిగొండ సెయింట్‌పీటర్స్ ఫౌండేషన్ హైస్కూల్లో ఈ నెల 4న జిల్లాస్థాయి జూనియర్ బాలబాలికల కబడ్డీ పోటీలను నిర్వహించనున్నట్లు కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్, మాజీ ఎంపీపీ ఎర్రోళ్ల కుమార్‌గౌడ్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి ఆసక్తి వారు ఉదయం 10 గంటలకు నిర్వహించే కబడ్డీ పోటీలకు హాజరు కావాలని కోరారు. బాల బాలికలు క్రీడా నైపుణ్యాన్ని గుర్తించి రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తారని కుమార్ గౌడ్ వివరించారు. పోటీలో పాల్గొనే బాల బాలికలు 5 ఫిబ్రవరి 2004 తర్వాత జన్మించిన వా రై ఉండాలని సూచించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన వారు ఈ నెల 11 నుంచి 14 వరకు సిద్దిపేటలో జరిగే 49వ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

అమ్మబడును

★సుబేదారి నందు గల గర్ల్స్ హాస్టల్ ఫర్నిచర్‌తోని అమ్మబడును. హాస్టల్లో ఉండి వంట చేయుటకు వంట మనిషి కావలెను. (లేడీస్). సంప్ర: 8328620934.
NTW-321540

CHANGE OF NAME

★I, PENDEM SAVITRI, R/o. H.No: 4-77, LICCLY, VIDYARANYAPURI, WARANGAL- 506009, T.S CHANGED MY NAME AS PONNALA SAVITHRI W/o. POLLALA SHYAMSUNDER
NT-319311

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

నినాదాలు చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

'కోరెగావ్ స్తూపాన్ని ఏర్పాటు చేస్తాం'

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 1 : స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఈ సంవత్సరం చివరి నాటికి కొరేగావ్ స్తూపాన్ని ఏర్పాటు చేస్తామని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చాడ ఏలియా అన్నారు. సోమవారం స్థానిక అంబేడ్కర్ సర్కిల్ వద్ద శౌర్య దివస్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా చాడ ఏలియా మాట్లాడుతూ నాటి అకృత్యాల్లో 500 మంది యుద్ధవీరులు మరణించారని తెలిపారు. వారి స్మారక చిహ్నంగా నాడు ఉన్న బ్రిటిష్ ప్రభుత్వం కొరేగావ్ బీమా గ్రామంలో స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేశారన్నారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం జనవరి 1న మహారాష్ట్రలో దీనిని ఘనంగా జరుపుకుంటున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో స్వోరోస్ ఇంటర్నేషనల్ నాయకులు ఇసురం శ్రీనివాస్, బీఎస్పీ జిల్లా నాయకులు జలగం ప్రవీణ్, మారపాక రమేశ్, ఎడ్ల మహిపాల్, చేపూరి రాజశేఖర్, గుర్రం నవీన్, ఎడ్ల రంజిత్, మారపాక శ్రీను, గుర్రం శ్రీను, గుర్రం హరినాథ్, సునిల్, కృష్ణ, అనిల్ పాల్గొన్నారు.

జనగామ చౌరస్తా : ఉమా మహేశ్వర ఆలయంలో భక్తులు



జఫర్‌గఢ్ : యాగంలో భగవద్గీత మాలధారులు

ఆలయాల్లో భక్తుల పూజలు

- కొత్త సంవత్సరం వేళ అర్చకులతో అభిషేకాలు
- మొక్కులు చెల్లించుకున్న భక్తులు

పాలకుర్తి, జనవరి 1: మండల కేంద్రంలోని సోమేశ్వర లక్ష్మీనరసింహాస్వామి ఆలయాన్ని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఉ మ్మడి వరంగల్ జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారికి మొక్కులు చెల్లించారు. తెల్లవారు జామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాత సేవతో స్వామి వారిని మేల్కొలిపారు. ఆలయంలోని గర్భగుడిలో శివలింగానికి మారేడు దళాలు, విభూతి, పంచామృతాలు, ఫలపుష్పాలు, సమర్పించి పూజలు చేశారు. అనంతరం పక్కనే ఉన్న లక్ష్మీనరసింహస్వామిని భక్తులు దర్శించుకున్నారు. క్షీరగిరి క్షేత్రంపై శిఖరం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.కొండ దిగువన ఉన్న ఆంజనేయస్వామి, సుబ్రమణ్యస్వామిని కొలిచారు. మరోవైపు వివి ధ పాఠశాలల నుంచి విద్యార్థులు తరలివచ్చి స్వామివారికి పూజలు చేశారు. అర్చకులు డీవీఆర్ శర్మ, దేవగిరి అనిల్‌కుమార్, దేవగిరి సునిల్‌కుమార్ పాల్గొన్నారు.

పాలకుర్తి : సోమేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

రాధాకృష్ణ ఆలయంలో యాగం

జఫర్‌గఢ్ : మండలంలోని తిమ్మంపేట రాధాకృష్ణ ఆలయంలో భగవద్గీత మాలధారులతో సోమవారం యాగం నిర్వహించారు. అ ర్చకులు పుణ్యమూర్తిశర్మ ఆధ్వర్యంలో కన్నుల పండువగా కొనసాగించారు. గ్రామ ప్రజలు పాడి పంటలు, సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ యాగం నిర్వహించినట్లు అర్చకులు తెలిపారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాలు అందించారు. నారాయణ, కొమురెల్లి, మహేందర్, నరహరి, సతీశ్, యాకస్వామి, తిరుపతి, ఎల్లయ్య, రాజబాబు, యాదగిరి, మల్లయ్య పాల్గొన్నారు.

సిద్ధులగుట్టలో..

బచ్చన్నపేట : నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని కొడవ టూరు సిద్ధేశ్వర స్వామి ఆలయాన్ని సోమవారం భక్తులు పెద్ద ఎత్తున సందర్శించారు. స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. పలు ప్రాంతాల నుం చి పెద్ద సంఖ్యలో భక్తులు రావడంతో క్యూలైన్లలో గంటల తరబడి బారులు తీరారు. ఆలయం ప్రధాన పూజారి ఓంనమఃశివాయ ఆధ్వర్యంలో అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి ఆలయాన్ని సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాజేందర్‌రెడ్డి, మధు, భానుప్రకాశ్ రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

చిల్పూరు : బుగులు వేంకటేశ్వరుడిని దర్శించుకుంటున్న భక్తులు

బచ్చన్నపేట : సిద్ధేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ఉమా మహేశ్వర ఆలయంలో..

జనగామ చౌరస్తా : జనగామ పట్టణంలోని గుండ్లగడ్డ ఉమా మహేశ్వర ఆలయంలో సోమవారం భక్తులు శివ పార్వతులకు ప్రత్యేక పూజలు చేశారు. కొత్త సంవత్సరంలో అందరూ సుఖ, సంతోషాల మధ్య ఆయూరారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు.

చిల్పూరులో..

చిల్పూరు : మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేశామని ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న తెలిపారు. ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు. ఆలయ శాశ్వత ధాత దేవస్థాన మాజీ డైరెక్టర్ సంగోజు లక్ష్మీమోహన్‌చారి, ప్రధాన అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగా చార్యులు, కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

మనస్తాపంతో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 1 : మనస్తాపంతో యువతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలం లోని ఇప్పగూడెంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. ఇప్పగూడేనికి చెందిన లింగనబోయిన సోమయ్య పెద్ద కూతురు వసంత (19) స్టేషన్‌ఘన్‌పూర్ మోడల్ కళాశాలలో ఎంపీసీ రెండో సంవత్సరం చదువుతున్నది. కాగా రఘునాథపల్లి మండలం గబ్బెటకు చెందిన నర్సింగుల నర్సయ్య కుమారుడు నర్సింగ్ హరీశ్‌తో వివాహనికి గత నెల 22న మాట్లాడారు. ఈ నేపథ్యంలో ఆదివారం అర్ధరాత్రి 2 గంటల ప్రాంతంలో హరీశ్ ఇప్పగూడెం వచ్చి వసంతతో మాట్లాడాడు. అనంతరం 'మీ కూతురు ఎవరితో మాట్లాడుతోంది.. అతడు ఎవరో నాకు తెలియాలి.. నేను వసంతను పెళ్లి చేసుకోను..' అని వసంత తండ్రి సోమయ్యతో తెగేసి చెప్పాడు. దీంతో మనస్తాపానికి గురైన వసంత సోమవారం మధ్యాహ్నం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిందని మృతురాలి ఆరోపించాడు. నా కూతురు మృతికి కారకుడైన హరీశ్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సట్ల రాజు తెలిపారు.

ఎమ్మెల్యే 'పల్లా'ను కలిసిన బీఆర్ఎస్ నేతలు

బచ్చన్నపేట, జనవరి 1 : నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సోమవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వేడుకుంటూ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్‌రెడ్డి, కోడూరి శివకుమార్, మల్ల సిద్ధిరాములు, బింగి భరత్ ఉన్నారు. మరోవైపు పడమటికేశ్వాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పొన్నాల లక్ష్మయ్యను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుకున్న బీఆర్ఎస్ నాయకులు

ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి శుభాకాంక్షలు

దేవరుప్పుల : పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్వినిరెడ్డిని కాం గ్రెస్ మండల నాయకులు సోమవారం కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్యా సజ్జన్, కోలుకొండ యూత్ అధ్యక్షుడు దామెర అని ల్, నాయకులు మాసంపల్లి మహేందర్, రెడ్డిరాజుల రమేశ్, రుద్రోజుచారి, యూత్ నాయకులు అప్పుల అనిల్, కొంగరి ఉమేశ్, నాగరాజు, చింత శ్రీకాంత్ పాల్గొన్నారు.



దేవరుప్పుల : ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

నూతన సంవత్సరానికి స్వాగతం

- ఊరూరా ఇళ్ల ముందు రంగవల్లులు
- చర్చిల్లో క్రైస్తవుల ప్రార్థనలు

జనగామ చౌరస్తా : చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

జనగామ రూరల్ : ఇంటి ముందు ముగ్గులేస్తున్న యువతులు

జనగామ చౌరస్తా, జనవరి 1 : నూత న సంవత్సర వేడుకలు డిసెంబర్ 31 అర్ధరాత్రితో పాటు సోమవారం ఉదయం జిల్లాలో ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రంలోని చర్చిల్లో క్రైస్తవులు ప్రార్థనలు చేశారు. అగాపే, ది అబండంట్ లైఫ్ చర్చి, ఉన్నపుర తెలుగు బాప్టిస్టు, ఇమ్మానుయేలు, జియాన్, గెత్సెమనే ప్రార్థన మందిరాలతో పాటు సెయింట్ పీటర్స్ రోమన్ క్యాథలిక్ చర్చీల్లో క్రైస్తవులు కేక్ కట్ చేసి ప్రత్యేక పార్థనలు చేశారు. కొవ్వొత్తులతో 2023 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, 2024 సంవత్సరానికి స్వాగతం పలికారు. దైవారాధన అనంతరం బోధకులు బైబిల్ సువార్త సందేశమిచ్చారు. లోక రక్షకుడు యేసుక్రీస్తు మార్గంలో ప్రతి ఒక్కరు ప్రేమ, కరుణ, శాంతితో జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు కేఎం జాన్, జీ నర్సింగరావు, రవి కుమార్, ఫిలిప్, మోజెస్, జేమ్స్, కాలేబు, సంఘ పెద్దలు పసుల ఏబేల్, బుచ్చయ్య, చంద్రయ్య, బక్క ప్రవీణ్, జీ కృష్ణ, రావెల రవి, రాజు, విజయ్, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

చిల్పూరులో..

చిల్పూరు : మండలంలోని చిన్నపెండ్యాల సియోన్ ప్రార్థన మందిరంలో నూతన సంవత్సర వేడుకలను పాస్టర్లు సిమోన్, తిమోతి, నతానియోల్ నేతృత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ ఇల్లందుల సుదర్శన్, మాజీ సర్పంచ్ రాజేందర్ మాట్లాడుతూ యేసు చూపిన మార్గం ఆదర్శనీయమన్నారు. ప్రతిఒక్కరూ సేవాభావంతో ముందుకు నడువాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డమీది సురేశ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఇల్లందుల హరిబాబు, ప్రభాకర్, అరుణ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

జనగామ రూరల్ : నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఊరూరా ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు. హ్యాపీ న్యూ ఇయర్ అంటూ ఆటపాటలతో పాటు కేకులు కట్ ఛేసి పటాకులు కాల్చారు. సోమవారం తెల్లవారుజామున ఇళ్ల ముందు మహిళలు రంగుల ముగ్గులు వేయడంతో చూపరులను ఆకట్టుకుంది. ఆల యాలను ప్రజలు దర్శించుకుని మొక్కులు చెల్లించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

జఫర్‌గఢ్ : నూతన సంవత్సర వేడుకలు

జనగామ రూరల్‌లో..

జఫర్‌గఢ్ : మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. 2023 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2024 నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. అనంతరం కేకులు కట్ చేసి, ఒకరికొరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మరోవైపు మహిళలు సోమవారం తెల్లవారు జాము నుంచే వాకిళ్ల ఎదుట రంగురంగుల ముగ్గులను వేసి నూతన యేడాదికి స్వాగతం పలికారు. మరోవైపు దేవాలయాలకు తరలివెళ్లి ప్రత్యేక పూజలు చేశారు.

నర్మెటలో..

నర్మెట : మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి గ్రామాల్లో యువకులు చిన్నా పెద్ద తేడా లేకుండా కేకులు కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. సోమవారం ఉదయం నర్మెటలోని శివాలయం, సాయిబాబా ఆలయం, వెంకటేశ్వర స్వామి ఆలయం, వెల్దండలో శివాలయానికి భక్తులు తరలివచ్చారు. గుంటూరుపల్లి, ఆగాపేట చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

చిల్పూరు: చిన్నపెండ్యాలలో మాట్లాడుతున్న సుదర్శన్



నర్మెట : గుంటూరుపల్లి చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

నేటి నుంచి అక్షింతల పంపిణీ

దేవరుప్పుల, జనవరి 1: అయోధ్యలో శ్రీరామాలయంలో పూజల సందర్భంగా వినియోగించిన అంక్షితలను మంగళవారం నుంచి మండలంలోని అన్ని గ్రామాల్లో పంపిణీ చేస్తామని దుబ్బ రాజశేఖర్, పెద్దాపురం వేంకటేశ్వర శర్మ తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ శ్రీరాముడి అక్షింతలతో వచ్చే భక్తులను ప్రజలు సాదరంగా ఆహ్వానించి, ఇంట్లో సిద్ధం చేసుకున్న పవిత్ర పళ్లెంలో అక్షింతలు తీ సుకోవాలని కోరారు. ఈనెల 22న అ యోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠ వరకు వీటిని పూజా మం దిరంలో ఉంచాలన్నారు. ఈ నెల 22న ఇంటిని అలంకరించి, అవరణలో ముగ్గు లు వేయాలని రాత్రి కాగానే 5 దీపాలు వెలిగించాలని వారు కోరారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

క్యాలెండర్ ఆవిష్కరణ..

దేవరుప్పుల, జనవరి 1: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని జిల్లా కేంద్రంలోని ఉమాపతి భవన్‌లో ఆవిష్కరించినట్లు టీపీటీఎఫ్ మండల బాధ్యుడు లక్ష్మన్‌జీ తెలిపారు. ఈ కార్యక్రమానికి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డీ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు బీ లక్ష్మయ్య, రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు ఎర్రంరెడ్డి నర్సింహారెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై ఆవిష్కరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, బాధ్యులు వజ్రయ్య, అంకుశ య్య, నర్సింహనాయక్ పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని శ్రీ శివభక్త మార్కండేయస్వామి ఆలయంలో సోమవారం పద్మశాలి సంఘం ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. సభ్యులంతా ఏకతాటిపై ఉన్నప్పుడే సంఘం మరింత పటిష్టంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మచ్చ నరేందర్, కృష్ణమూర్తి, గుర్రపు బాలరాజు, నగేశ్, ఆనంద్ పాల్గొన్నారు.

గుండెపోటుతో జీపీ కార్యదర్శి మృతి

చిల్పూరు, జనవరి 1 : మండలంలోని కొండాపూర్‌కు చెందిన గ్రామపంచాయతీ కార్యదర్శి కొల్లూరి రాజు(31) గుండెపోటుతో మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే.. లింగాలఘనపురం మండలం కళ్లెం గ్రామానికి చెందిన కొల్లురి రాజు చిల్పూరు మండలం కొండాపూర్‌లో ఔట్ సోర్సింగ్‌పై గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. సోమవారం ఉదయం రాజుకు ఇంటి వద్ద గుండెపోటు రావడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో స్థానికంగా విషాదం నెలకొంది.

పాత కక్షలతో వ్యక్తిపై దాడి

చెన్నారావుపేట, జనవరి 1: పాత కక్షలతో కొందరు ఒకరిపై దాడికి పాల్పడిన ఘటన మండంలోని లింగగిరిలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. లింగగిరి గ్రామానికి చెందిన పులి రమేశ్‌పై ఆదివారం రాత్రి అదే గ్రామానికి చెందిన గట్టు విష్ణు, యాకన్న, నవీన్ రాములుపై గొడ్డలి, రాడ్‌లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. కుటుంబ సభ్యులు సమాచారం అందించడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని రాములును దవాఖానకు తరలించారు.

మద్యం మత్తులో దాడి

పలువురిపై కేసు నమోదు

ఖిలావరంగల్, జనవరి 1: వరంగల్ మిల్స్‌కాలనీ పోలీసు స్టేషన్ పరిధిలో వేర్వేరు చోట్ల మద్యం మత్తులో ఇతరులపై దాడి చేసిన 8 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మిల్స్‌కాలనీ సీఐ సురేశ్ తెలిపిన కథనం ప్రకారం.. శివనగర్‌కు చెందిన శివరాత్రి రాజేశ్ రోడ్డుపై వెళ్తుండగా అదే ప్రాంతానికి చెందిన ఆలకుంట రాజు, చందు, అనిల్ మద్యం మత్తులో గాజు పెంకుతో దాడి చేశారు. తీవ్రంగా గాయపడ్డ అతడిని స్థానికులు ఎంజీఎం దవాఖానకు తరలించారు. అలాగే శివనగర్‌కు చెందిన అల్తాఫ్‌అలీ కరీమాబాద్‌లో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. అతడి సోదరుడు సద్దాం హుస్సేన్‌కు ప్రమాదంపై ఆరా తీస్తుండగా వడ్డెపల్లి రవి, శ్రీకాంత్ సద్దాంపై అకారణంగా దాడి చేశారు.

యువకుడిపై కత్తితో..

కరీమాబాద్, జనవరి 1: నూతన సంవత్సర వేడుకల్లో జరిగిన వివాదంలో కొందరు వ్యక్తులు యువకుడిపై కత్తితో దాడి చేశారు. దీంతో తీవ్రంగా గాయపడిన బాధితుడు ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. సోమవారం తెల్లవారు జామున బీఆర్ నగర్‌లో గిరబోయిన మహేందర్‌కు కొందరు యువకులకు గొడవ జరిగింది. దీంతో స్థానికులు ఇరు వర్గాలను సముదాయించడంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు. కొద్దిసేపటి తర్వాత యువకులు మళ్లీ వచ్చి కత్తులతో మహేందర్‌పై దాడి చేశారు. బాధితుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.